77110

# ట్రిక్కుల కథ

## యం.వి.వి. సత్యనారయణ

జారావుకు ఆలోచించే కొద్దీ మతిపోతోంది. పోస్ట్ ్యయేషన్ కూడా పూర్తయింది. పూర్తయిందీ అంటే ంది! అంతే! ఫైనలియర్ యింకా మూడు నాలుగు ముగుస్తుంది అనగానే రాజారావుకు కష్టాలు ంభమయ్యాయి. జీవితం అంటే ఏమిటో సరిగ్గా ేముండే అవగాహనకు రావడం మొదలైంది.

జారావు తండ్రికి గుండెజబ్బు తిరగబెట్టి ాడు.

రాజారావు తల్లి మంచానపడింది. అంతకాలమూ వంతంగా విలాసవంతంగా గడుస్తోన్న విద్యార్థి జీవితం కున పడిపోయింది. నెలనెలా అందవలసిన డబ్బు కుండా పోయింది.


అంతవరకూ రాజారావంటే విద్యార్థి ప్రపంచంలో ప్రాణంపెట్టేవారు. విద్యార్థి ప్రపంచం తమ ప్రాణాన్ని కాస్తా తిరిగి వెనక్కి తీసేసుకుంది. దానితో రాజారావుకు జీవితంలో డబ్బు ఎంత ముఖ్యమో తెలిసి రావడమే కాకుండా డబ్బుతో మాత్రమే సమకూడే స్నేహసంబంధాలు డబ్బుతో మాత్రమే తెగిపోతాయని కూడా తెలిసివచ్చింది.

చివరి పరీక్ష రాసిన రోజున మెదడులోంచి బరువంతా చేతితో తీసి పారేసినట్టయిపోవాలి. కాని రాజారావుకు అలా కాలేదు. బరువు మరింత పెరిగినట్టయింది.

ఈ రోజు రాత్రివరకూ మెస్‌లో భోజనం పెడతారు. తెల్లవారేసరికి ఎవరి బిచాణా వారు సర్దుకుని వెళ్ళిపోవాలి. ఉదయం పరీక్ష అయిపోగానే కొంతమంది వెళ్ళిపోయారు కూడా.

**చొక్కా జేబులోంచి రెండు కాగితం ముక్కలు తీసి దీపం వెలుగులో సరిచూసుకుంటున్నాడు. వేళ్ళుముడిచి లెక్కలు వేసుకుంటున్నాడు. ఆ కాగితం ముక్కలలోనే ప్రపంచమంతా ఇమిడి వున్నట్టు వుంచుకున్నాడు.**

### కథ వెనుక కథ



ఎప్పుడో నా సాహితీ గురువు కొడవటిగంటి కుటుంబరావుగారు 'ప్రాచీనమయిన కావ్యరూపాలూ, పురాణాలూ, ఇతిహాసాలూ, ఇతర సాహిత్య స్వరూపాలను కాలానుగుణంగా ఎప్పటికప్పుడు మార్పుకు రానుకోవాలి' అన్నట్టు నాకు గుర్తు. ఇదిగో ఈ ట్రిక్కుల కథకు నా గురువాక్యం కొద్దిగా ప్రేరణ. వర్షంలో ఇల్లు కూలిపోయి సమస్తమూ పోగొట్టుకున్న ముసలావిడకి ఏమయినా దానం ఇవ్వమని బుద్ధుడు ఒక ఇంటావిడను అడుగుతాడు. ఆమె లోభించి ఒకే ఒక్క చిరుగుల దుప్పటిని ఇస్తుంది. చివరికి సమస్తమూ కూలిపోయి వర్షంలో ఏకాకిగా వొణికిపోతుంది ఆ యింటావిడే. ఆమెకు బుద్ధుడు పదరు చిరుగుల దుప్పటిని మాత్రమే కరుణించగలుగుతాడు.

ట్రిక్కుల కథలో రాజారావే ఆ యింటావిడ.

—ఎం.వి.వి. సత్యనారాయణ

అడ్రసు: ఎం.వి.వి. సత్యనారాయణ,
53–21–18, చైతన్యానగర్,
విశాఖపట్నం– 530 013.

హాస్టల్ గదులు సందడిగా వున్నాయి.

కొన్ని గదులు పూర్తిగా మూతపడిపోయివున్నాయి.

రాజారావు అక్కడలేదు. హాస్టలు బయట ఎలక్ట్రిక్ దీపం కాంతిలో పచార్లు చేస్తున్నాడు రాజారావు.

రేపట్నుంచి ఎలా గడుస్తుంది?

ఇంటికివెళ్తే మనశ్శాంతి ఉండదు. తల్లి మంచాన పడివుంది. కుటుంబ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా చెడిపోయింది. డబ్బులేని జీవితం ఏం జీవితం?

"ఏటి బాబూ! భోజనం అయిపోయిందా?"

రాజారావు అతడిని చూశాడు. వాచ్‌మన్! విశ్రాంతిగా చుట్ట ముట్టించాడు. కర్రి ప్రక్కన పెట్టుకున్నాడు. ఈ ప్రపంచం అంతా ఏమైపోతే తమకేం అన్నట్టుగా గోడకి చేరగిలపడి చుట్ట తాగడంలో పూర్తి సంతృప్తి పొందుతున్నాడు.

"అయిపోయింది వాచ్‌మన్!" అన్నాడు రాజారావు.

తరువాత రాజారావు వెలుగుపడని చోటికి నడిచాడు.

'డబ్బు సంపాదించాలి. ఇక్కడే ఉండాలి తను. ఈ నగర జీవితం తనను ఆకర్షిస్తోంది. ఇప్పుడు పల్లెటూరు వెళ్ళి తాను చేయగలిగేదేముంది? పరీక్షా ఫలితాలు వచ్చే వరకూ గోళ్ళు గిల్లుకోవాలి!' అంతే!

వాచ్‌మన్ ఎంత విశ్రాంతిగా వున్నాడు! చదువూ సంధ్యా లేకపోబట్టే అతడికి అంత విశ్రాంత సాధ్యమయిందేమో! వాచ్‌మన్ వైపు చూశాడు రాజారావు.

చొక్కా జేబులోంచి రెండు కాగితం ముక్కలు తీసి దీపం వెలుగులో సరిచూసుకుంటున్నాడు. వేళ్ళు ముడిచి లెక్కలు వేసుకుంటున్నాడు. ఆ కాగితం ముక్కలలోనే ప్రపంచమంతా యిమిడివున్నట్టు ముక్కలను పదిలంగా తిరిగి జేబులో వుంచుకున్నాడు.

రాజారావుకు ఆశ్చర్యమనిపించింది. ఏమిటా కాగితం ముక్కలు?

వాచ్‌మన్‌ని సమీపించి అతడినే అడిగాడు రాజారావు.

"బ్రాకెట్ నెంబర్లు బాబూ! ఆరు నెంబర్లు రాయించాను!" అన్నాడు వాచ్‌మన్.

"బ్రాకెట్ నంబర్లు అంటే పలకమీద రాసి తగిలిస్తారూ డెబ్బై రెట్లూ ఎనభై రెట్లూ అవి! అవే కదూ!"

"అవును బాబు"

"నీకు ఎప్పుడైనా ఛాన్స్ తగిలిందా?"

"వూ! అప్పుడప్పుడూ...."

"వాచ్‌మన్! ఈ బ్రాకెట్ ఆట మోసం అంటారు! అవునా?"


"మోసం ఏమిటి బాబూ, రాత్రయ్యేటప్పటికి నెంబర్ తీస్తారు. ఆ నెంబర్ మీద ఎంతమంది రాస్తే అంతమందికీ ఎనభై రెట్లు సొమ్ము ఇస్తారు. నేను ఆరు నెంబర్లు రాశాను. తొంభై మూడు నెంబర్లు ఆడిచేతిలో వుంటాయి. నా ఆరు నెంబర్లలోనే తగులుద్దని గేరంటీ ఏమిటి బాబూ! ఆడి తొంభై మూడు నెంబర్లలో తగలకూడదా? అదే మోసమైపోతుందా?"

"నెంబర్లు రాసే వాళ్ళకి పనులు దొరుకుతాయా? అసలు ఎంత జీతం ఇస్తారు? పని బాగుంటుందా?"

వాచ్‌మన్ ఆశ్చర్యంగా చూశాడు. "ఏమిటి బాబూ, మీరనేది?" అతడు తన చెవులను తానే నమ్మలేక పోతున్నాడు.

"నిజమే వాచ్‌మన్! నాకు ఆదాయం కావాలి! నేను బ్రాకెట్ కంపెనీలో ప్రవేశించాలి. ఏదో ఒకరకంగా తక్కువ కాలంలో డబ్బు సంపాదించాలి. నాకు డబ్బు చాలా అవసరం!"

"ఏమిటిబాబూ, ఇంత చదువు చదివి ఇంత బతుకు బతికి..."



"ఏం? ఇంత చదువు చదివితే ఇంత బతుకు బతికితే డబ్బు సంపాదించాలని అనుకోకూడదా? చిత్రంగా మాట్లాడుతున్నావ్ వాచ్‌మన్! ఏం చదివినా డబ్బు సంపాదన కోసమే కదా?"

"అయితేవో బాబూ! మీరు చెప్పువోళ్ల మద్దినా! నా బోటి నాలుగోతరగతి వుద్దోగుల మద్దినా ఎలాంటి పనిచెయ్యగ్గలు? చేసినా ఏపాటి డబ్బులిత్తారు?"

"ఎంతోకొంత! మిగతాడబ్బు ఎక్కడో నాలుగు ప్రైవేట్లయినా కుదుర్చుకుంటా?"

"అలాగే బాబూ! మీమాట ఎట్టా కాగనేది?"

ఆ సాయంకాలమే బ్రాకెట్ ఆటకి నగరంలో మూల కేంద్రం దొరికింది రాజారావుకు.

"జీతం బత్తెం ఇవ్వం. కమీషనే" అన్నాడు సదరు మూల కేంద్రం నాగయ్య.

రాజారావు ఒప్పుకున్నాడు. నాగయ్య ఇంట్లోనే ఇద్దరు ఇంటర్ మీడియెట్ విద్యార్థులూ, ఒక డిగ్రీ ఎంట్రన్స్ అమ్మాయి, టెన్త్ మూడోసారి తప్పిన చిన్నవా వున్నారు.

నాగయ్య వారి నలుగురు పిల్లలలోనూ ఒకరిక విద్యాస్థాయి మరొకరికి లేదు. నలుగురి ఆలో విధానమూ నాలుగు రకాలు!

"ఈళ్ళని కూడా నువ్వే చూసుకో! నెలాఖర్న ఎ కావాలో అడుగు! మద్దిన వదిలెయ్యమోక! కొంపలం కుంటాయి!" అన్నాడు నాగన్న.

ఆ రోజు లగాయితూ రాజారావు తన పని తానున్నాడు. ఏరోజు ఏ నెంబర్ మీద నగరం మొత్తా ఎంత పేమెంట్ వుంటూంది? ఆ నెంబర్ గాక ఇ నెంబర్ల మీద ఎంత డబ్బు జమ అవుతుంది? నాగయ్య రోజువారీ వ్యాపారంలో లాభం ఎంత ఉంటుంది?

ఈ విషయాలన్నీ ఒక నెలరోజులపాటు పరిశోధి ఒక అంచనా ఏర్పడింది!

ప్రతిరోజూ వచ్చే నెంబర్ వెనుక ఆ నెంబ మాత్రమే రావడంలో ఎలాంటి రహస్యం ఉంది.


రాజారావు ఈ విషయంమీద పరిశీలనలో పడ్డాడు. ఎవరెవరినో ఈ విషయం గురించి కూపీలాగుతుంటే నాగయ్య అతడి దారికి అడ్డంగా వచ్చేశాడు.

"చూడు బాబూ! నీ తెలివితేటలు నన్ను బాగ ఆకర్షించాయి. అయితే నీ తెలివితేటలు పనిచేయవలసిన పద్ధతి ఇది కాదు బాబూ! నేను చెబుతానురా!" అంటూ నాగయ్య అతడిని ఆంతరంగిక స్థావరానికి తీసుకుపోయాడు.

బ్రాకెట్ ఆటలో ఏరోజుకారోజు తగిలే నెంబర్ ఎలాంటిదో ఇంచుమించుగా రాజారావు వూహించగలిగాడు. ఏ నెంబర్‌మీద తక్కువ పేమెంట్ వుంటుందో రాత్రి పదకొండు కాకముందే ఆట నడిపే వాళ్ళు అంచనా కడతారు. ఆ నెంబర్‌కే ఓపెనింగ్ —

# ఒకసారి ఏమయిందంటే

## మీ అమ్మని పిలువ్!




ఆ వేళ— స్కూలుకు బయలుదేరుతున్న మా బుకు ఫీజు కట్టడం కోసం ముప్పై ాపాయలు ఇచ్చాము. ఆ డబ్బుని వాడు పుస్తకంలో పెట్టుకుని స్కూల్ ాగ్‌లో దాచాడు. తరువాత వాళ్ళ స్కూలు వాన్ ఆగే చోటుకు వెళ్ళి బబడ్డాడు.

కానీ ఓ అరగంటలో తిరిగి వ ్రశాడు. వాడి మొహంలో భయం, ుగులు కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. ారణం అడిగితే ఫీజుకని ఇచ్చిన డబ్బు ువరో అబ్బాయి కొట్టేశాడని మెల్లిగా ెప్పాడు.

ఆ రోజు స్కూలు వాన్ రావడం ఆలస్యం కావడంతో పుస్తకాల బాగ్‌ని ఓ వారగా పెట్టి ఆడుకుంటున్నాడట. ఇంతలో వాడి క్లాస్‌మేట్ ఓ అబ్బాయి వచ్చి తెలుగు పుస్తకం ఇవ్వమన్నాడట. అందులోనే వాడు డబ్బుదాచినది!

ఆ విషయం మర్చిపోయి పుస్తకం వాడి చేతికిచ్చి ఆడుకుంటున్నాడట. ఆ తర్వాత చూసుకుంటే డబ్బు తీసుకుని ఎక్కడికో పారిపోయాడట ఆ కుర్రాడు.

ఈ సంగతి వినగానే నాకు కోపం ఆవేశం రెండూ కలిగాయి. కాన్వెంటులో చదువుతున్నాడంటే ఆ అబ్బాయి ఆర్థికస్థోమతగల మంచి కుటుంబానికి చెందిన వాడే అయివుంటాడు. కానీ ఈ దొంగబుద్దేమిటి?

"ఏం కావాలండి? ఏమిటి

తల్లి పెంపకం అలా వుందన్నమాట. తల్లిదండ్రుల పెంపకాన్ని బట్టే పిల్లల నడవడి, ప్రవర్తన వుంటాయి. ఆ పిల్లవాడు చేసిన నిర్వాహకానికి ఆ తల్లిని మనసులోనే తిట్టుకున్నాను.

ఆమె కొడుకు చేసిన నిర్వాహకం తెలియజేద్దామని ఆ అబ్బాయి అడ్రసు తెలుసుకుని మా వాడితో వాళ్ళింటికి వెళ్ళాను. క్షణక్షణానికి నాలో ఆవేశం, కోపం ఉధృతమవుతున్నాయి.

ముందుగా ఓ పన్నెండేళ్ళ అమ్మాయి బయటకొచ్చి మమ్మల్ని పలకరించింది. "మీ అమ్మను ఇటు పిలు అమ్మాయ్! కొంచెం మాట్లాడాలి" అన్నాను.

విషయం?" అడిగిందా పిల్ల. నేను జరిగిన సంగతి వివరించాను.

అది వినగానే ఆ అమ్మాయి మొహంలో కళ తప్పింది. తరువాత లోపలికెళ్ళి డబ్బుతెచ్చి నా చేతిలో పెట్టింది.

ఇంత జరుగుతున్నా ఇంకా బయటికి తెమిలిరాని ఆ తల్లిపై నాకు పట్టరాని కోపం వచ్చింది.

"నేను డబ్బు కోసం రాలేదమ్మా! మీ అమ్మతో మీ బాబుకు కాస్త క్రమశిక్షణ అదీ..."

"అంటే..." ఆ అమ్మాయి అడ్డుకుంది. కన్నీళ్ళతో మెల్లగా చెప్పింది. మాకు అమ్మలేదు. చనిపోయి రెండు సంవత్సరాలయింది. అప్పట్నుంచే తమ్ముడిలా తయారయ్యాడు" అంది వెక్కిళ్ళమధ్య.

అంతే. నోట మాట రాలేదు నాకు. చేతిలో డబ్బు నన్ను వెక్కిరిస్తున్నట్లనిపించింది.

—పి. షహనాజ్

(కనిగిరి)

క్లోజింగ్ తగుల్తుంది.

గుడిలో లింగాన్ని మాత్రమే మింగాలనుకున్నాడు రాజారావు.

తక్కువగా పేమెంట్ తగిలే నెంబర్ తెలుసుకోవడానికి రాజారావు ఒక మార్గం కనిపెట్టాడు. ఆ మార్గంలో ఇక ముందుకు వెళ్ళడమే తరవాయి — ఇంతలోనే నాగయ్య అడ్డుపడ్డాడు.

"డబ్బు సంపాదించే మార్గం నేను చెబుతాను! లక్షలు సమకూడతాయి. అయితే కాస్త ధయిర్యం చేయాలి అంతే! ధయిర్యం చేయగలుగుతావా?" అన్నాడు నాగయ్య.

రాజారావు తలవూపాడు. తలవూపడమైతే వూపాడు కాని ఆలోచనలో పడ్డాడు. నాగయ్య నెలలో కొన్ని లక్షల రూపాయలు సంపాదిస్తున్నాడు. అలాంటి నాగయ్య తనబోటి అర్భకుడి సహాయం ఎందుకు కోరుతున్నాడు.

"మనకో భాగస్వామి ఉన్నాడు అతడి పేరుమీద అప్పుడప్పుడూ చెక్కులు వస్తుంటాయి. ఆ చెక్కులు నీకు నేను అందిస్తాను. నువ్వు వాటిని కాష్ చెయ్యాలి చెయ్యగలవా?"

"చె..క్కు...ల..నా?" గొంతు తడారిపోయింది రాజారావుకు.

'చూడబోతే నాగయ్య తనను ఫోర్జరీ కేసు కింద అరెస్టు చేయించి కటకటాల వెనక్కి నెట్టడు కదా!'

"తొందరపడక! అతడి పేరుమీద బాంక్ అకౌంట్ తెరుస్తావ్. అదే పేరుతో అదే సంతకంతో నీవు చెక్కులు మార్చుతావు. అదే బాంక్‌లో మన ఇద్దరిపేరా కరెంట్ అకౌంట్ తెరుస్తాను. నీ అసలు పేరూ నా పేరూ కలిసిన జాయింట్ అకౌంట్ అన్నమాట!"

రాజారావుకు ఇప్పటికి పూర్తిగా మతిపోయింది. తాను తన పేరుతోనూ, మరొకడి పేరుతోనూ ద్విపాత్రాభినయంచేసి సులువుగా దొరికిపోతాడు. తాను కటకటాల వెనక్కి వెళ్తే నాగయ్యకు ఏదో ప్రత్యేక ప్రయోజనం ఉంది.

అతడి కడుపులో ఊహ కనిపెట్టినట్లు నాగయ్య పకపకలాడాడు.

"నీ ప్రాణానికి నా ప్రాణం అడ్డయ్యా మగడా! ఇప్పటినుంచీ అనుమానం రొంపిలో పడిపోక! నిన్ను పోలీసులకు పట్టిస్తే నాకేం వస్తుంది? నా పిల్లలకు విద్య చెబుతున్న గురువువి! గురువుకి అన్యాయం చేస్తానా! సత్యప్రమాణం!" అన్నాడు నాగయ్య.


రాజారావుకు కాస్త నమ్మకం కుదిరింది.

"మీ భాగస్వామి పేరు?" అడిగాడు రాజారావు.

"పి.సుబ్బలింగం"

"పి. సుబ్బలింగం! అతడి పేరు మీద ఏ బాంకిలో

### లేచిపోయింది





## మొగుడు

''మీవారు తాగటం పూర్తిగా మానేసారను కుంటా?'' సరిత అడిగింది.

''ఔను. నీకెలా తెల్సిందీ?''

''ఈ మధ్యలో వాసనే రావ ట్లేదు ఆయన్నుంచి'' చెప్పింది.

—చామర్తి సాయిగంగాధర్
(విజయవాడ)

అకౌంట్ తెరవాలి?''

''ఏదో ఒక బాంక్? మెయిన్ రోడ్లో బాగా రద్దీగావున్న బాంక్! క్యాషియర్‌కి ఆలోచించే వ్యవధి ఇవ్వకూడదు. అలాటి బాంక్''

రాజారావు ఆలోచించాడు. ఒక బాంకి పేరు చెప్పాడు.

''వెరీ గుడ్! మెయిన్‌రోడ్లో దాని బ్రాంచి బాగా రద్దీగా వుంటుంది! అక్కడ అకౌంట్ తెరువ్! పి.సుబ్బలింగం! పేరుగుర్తుంది కదూ!''

''కాని...''

''వూ! అనుమానం అలావుంచేసుకోవద్దు! స్పష్టంగా అడిగెయ్!''

''బాంకికి నన్ను ఎవరు పరిచయం చేస్తారు?''

''ఆ విషయంలో నువు ఎవరిని వెతుక్కుంటావో నీ ఇష్టం!''

''అదేమిటీ! నేను పి.సుబ్బలింగం అని ఎవరికి తెలుసు? ఎవరు నన్ను బాంకికి పరిచయం చేస్తారు?''

''నువ్వు రాజారావువని మాత్రం ఎవరికి తెలుసు? నువ్వే సుబ్బలింగానివయితే బాంకి అకౌంట్‌కు ఎలా తాపత్రయపడతావో అలా తాపత్రయపడు! దట్సాల్! అంతకీ అవసరమైతే నిన్ను నాకు పరిచయంచేసిన వాచ్‌మన్ సహకరించగలడేమో అడుగు!'' నాగయ్య అతడికి వంద రూపాయల నోటు అందించాడు.

తర్వాత ''మినిమమ్ బాలన్స్ వంద రూపాయలు వుంచాలి. చెక్కు బుక్కు సౌకర్యానికి బాంకివారు అభ్యంతరపెట్టే అవకాశం వుండదు!'' అన్నాడు.

రాజారావు అతడి వద్ద సెలవు పుచ్చుకుని వాచ్‌మన్‌ని కలిశాడు.

''అకౌంటా బాబు? కొత్తది తెరుస్తారా బాబూ! బ్యాంకులు ఒక పట్టాన కొత్త అకౌంట్లు తెరుచుకోవ డంలేదు బాబూ! అయినా ప్రయత్నిస్తాను'' అన్నాడు వాచ్‌మన్.

మెయిన్‌రోడ్లో రద్దీగావున్న బాంకికి వెళ్ళారు ఇద్దరూ.

వాచ్‌మన్ ఎవరెవరినో పట్టుకున్నాడు. రాజారావు డబ్బియిస్తే ఎవరెవరినో తడిపాడు.

పి. సుబ్బలింగంపేర సేవింగ్స్ బాంక్ ఖాతా తెరచుకుంది. అతడిపేర ఒక చెక్కు పుస్తకం కూడా ఇచ్చింది బాంకు.

''ముందు ఈ చెక్కు పుస్తకాలమీద సంతకాలు చేసెయ్? సంతకం మర్చిపోవచ్చు'' తర్వాత అన్నాడు నాగయ్య.

రాజారావు పది చెక్కులమీద పి.సుబ్బలింగం అని సంతకాలు చేశాడు.

నాగయ్య రోజుకి ఒకటీ రెండు చొప్పున పి.సుబ్బలింగం చెక్కులు మొత్తం పధ్నాలుగు అతడికి ఇచ్చాడు. పధ్నాలుగు చెక్కులనూ బాంకులో వేశాడు రాజారావు.

''భాగస్వామిని మోసం చేస్తున్నారు తప్పు కాదా?'' అడిగాడు రాజారావు.

''వర్తకమంటేనే మోసం! నా పేర చెక్కులు వస్తే సుబ్బలింగం నొక్కెయ్యడం లేదనుకున్నావా? నాకులాంటి 'నాగయ్య' అతడికి ఒకడున్నాడు?'' అన్నాడు నాగయ్య.

''అతడిని ఎప్పుడూ చూడలేదు. ఎక్కడుంటాడు?''

''మన నగరంలో లేదు. వేరే బ్రాంచి ఆఫీసులో వుంటాడు. అన్నట్టు చెక్కులు ఎంత కాలంలో కాష్ అవుతాయన్నాడు బాంకివాడు?''

''రియలైజేషన్‌కు పంపించాలన్నాడు. ఆయా బాంకులనుండి డబ్బు రావాలి కదా అన్నాడు. కనీసం పదిరోజులయినా పడుతుందట''

రాజారావు చెక్కులమీద అంకెలు మొత్తం కూడాడు.

ఇరవై రెండు లక్షల ఆరువందల రూపాయలు.

''పెద్ద మొత్తమే!'' కళ్ళు మెరిపించాడు.

మొత్తాలను కూడటమూ కళ్ళు మెరిపించడమూ ఇది ఎన్నోసారో రాజారావుకే గుర్తులేదు. ఇరవై రెండు లక్షల రూపాయలంటే తక్కువ మొత్తం ఏమి కాదు. దీంట్లో తనకెంత వాటా ఇస్తాడో నాగయ్య!

చెక్కులు రియలైజ్ అయి రావడానికి ఇంకా వారం రోజుల వ్యవధివుంది. ఈ వారం రోజులలోనూ తేల్చేసుకోవడం మంచిది కదా!

ఒక రోజు ప్రయివేట్ చెప్పడం అయిపో వీలుచూసుకుని నాగయ్యను కదిపాడు.

నాగయ్య నవ్వి ''ఎంత కావాలి?'' అన్నాడు.

''మీరు ఎంత ఇవ్వాలనుకుంటున్నారు?'' అ రాజారావు.

''పదోవంతు!''

''పదోవంతా? ఫిఫ్టీ ఫిఫ్టీ అనుకున్నాను!''

''ఏమిటీ... చెరిసగం... నోరిదీ.. అంతుండాలయ్యా!''

రాజారావు విభ్రాంతిపోయాడు. నాగయ్య తనని అంత దులిపిపారేస్తాడనుకోలేదు.

''మరో మాట వింటావా! నీకు నాలాంటి నాగ చాలా తక్కుమంది మాత్రమే దొరుకుతారు. నీలాంటి సుబ్బలింగం గాళ్ళు కో అంటే కోటిమ అయినా నువు కష్టపడిన కష్టానికి ఈ కన్సైన్‌మెంట్ రెండు లక్షల పైచిలుకు వస్తుంది. మాద్దాం! ముందుముందు ఎంత డబ్బు వస్తుందో నీకే తెలుస్తు కదా!''

రాజారావు గాఢమైన ఆలోచనలో పడిపోయా తాను అనవసరంగా కంగారు పడిపోయి కడుప వున్నమాట పైకి కక్కేశాడు. చెక్కు పుస్తకం నాగ దగ్గర ఇరుక్కుపోయివుంది. అతడు ఏ క్షణంలో అయి చెక్కుమీద అంకెవేసి బాంక్‌నుండి సొమ్ము తీసుక చ్చెయ్యగలడు. తీరా సొమ్ము తెచ్చాక అతడు తనకు ట వెయ్యవచ్చు. ఉద్వాసన చెప్పవచ్చు.

ఈలోపుగా తాను ఏమైనా చేయగలడా?


తనకి వాచ్‌మన్ సహాయం చేస్తాడా?

''అయ్య బాబోయ్! నాగయ్య బాబుగారి అంతమాటన్నారా? ఆ బాబు చాలా విఖార్పుయి బాబుగారండీ బాబూ!, ఎందుకన్నారండీ బాబు! ఒక రోజు బాంకికి వెళ్ళి వచ్చినందుకు రెండు లక్ష తక్కువేటండి'' అన్నాడు వాచ్‌మన్.

రాజారావు విసుక్కున్నాడు. వాచ్‌మన్ తనకి నీతు చెప్పేపాటి వాడైపోయాడు.

''అయిపోయిందేదో అయిపోయింది! నువ చెక్కుపుస్తకం చేతికందాలి. ఎలా?'' సలహా అడిగాడ రాజారావు.

## అదృష్టం



చెక్కు పుస్తకమా? అయ్యగారినడుగుదునా?''
ఛీ.. ఛీ.. నీకసలు బుర్రలేదు.''
చిత్తం? చేసేది వాచ్‌మాన్ పనికదండీ!''
అవును. అందుకే నీకు బుర్ర ఎదగలేదు?''
అలా విసుక్కోకండి బాబూ! ఏం చెయ్యమంటారో డి?''
అయ్యగారికి తెలీకుండా చెక్కు పుస్తకం తీసుకువ ,?''
'అయ్యబాబోయ్! ఆయనెక్కడ దాస్తారో ఏమిటో — త అయినా ఈ సంగతి బయటపడి నాతోలు స్తారేమో!''
'ఎందుకు వొలుస్తారు? నేను చెప్పను కదా!''
''మీరు చెప్పకుండా వుంటానంటే చెక్కు పుస్తకం ం ప్రయత్నించవచ్చు ననుకుంటానండి''

రాజారావుకు మొహం వెలిగిపోయింది.

వాచ్‌మన్ మాట నిలబెట్టుకున్నాడు.

ఎలా సంపాదించగలడో రాజారావ్‌కే ఆశ్చర్యంగా ింది. పి.సుబ్బలింగం అని తాను సంతకాలు చేసిన పు మే అది! చెక్కులు రెపరెపలాడించి జేబులో ంచుకున్నాడు రాజారావు.

అతడు రెపరెపలాడించినంతసేపూ వాచ్‌మన్ వూపిరి బట్టి చూశాడు. అతడు ఎందుకలా చూశాడో జారావుకు వారంరోజులు తర్వాతగానీ అర్థంకాలేదు. క్కులు బాంకులో ఇచ్చిన నాలుగోనాడు రాజారావు ంకికి వెళ్ళాడు.

వివరాలు ఓపికగా విన్నాడు క్లర్కు. చెక్కులతోపాటు తపరచిన పసుపుపచ్చ ఫారాల తాలూకా క్నాలెడ్జ్‌మెంట్స్‌ను మరింత ఓపికగా తనిఖీ చేశాడు.

''అప్పుడేనా సార్! అప్పుడే ఈ డబ్బు రాదుసార్!'' న్నాడు చివరికి.

రాజారావు బాంకునుండి తిరిగి బయలుదేరాడు.

అతడిని చూసి ఒక ఆకారం స్తంభం చాటుకు ప్పుకోవడం రాజారావుకి తెలియదు.

నాగయ్య కబురు పంపాడు హాస్టల్‌కి. తీరా నాగయ్య ంటికెళ్ళేసరికి నాగయ్య ఇంట్లో దొరకలేదు. ఎటూ ంటికి వచ్చాను కదా అని ట్యూషన్‌కి కూర్చున్నాడు జారావు.

''నువ్వు బాంకుకు వెళ్ళావు. నేను గమనిస్తూనే ఉన్నాను'' అన్నాడు నాగయ్య.

''అవును బాంకుకి వెళ్ళాను. అంతేకదా! అంతకుమించి తప్పు పనేమీ చెయ్యలేదు కదా?'' అన్నాడు రాజారావు.

''పదిరోజులకు గానీ చెక్కులు రియలైజ్ అయి డబ్బులు రావన్నారు కదా! అటువంటప్పుడు నువ్వు పది రోజులకంటే ముందే తరచుగా బాంకికి వెళ్ళావనుకో. వాళ్ళకి అనుమానం రావచ్చును. కొత్తగా తెరిచిన అకౌంట్! ఇరవై రెండు లక్షల రూపాయలకు చెక్కులు? బాంకు వ్యవహారం అంటే తమాషాగా తీసుకోవద్దు!''

రాజారావు దవడ కండరం బిగుసుకుంది.

'కోడలికి బుద్ధి చెప్పి అత్త ఏం చేసినట్టు? అతడెందుకు బాంకికి వచ్చినట్టు? ఆ మాట అడిగితే ఏం చెబుతాడు?'

రాజారావు పండ్ల బిగువున ఓర్చుకున్నాడు. రెండు లక్షలతో వ్యవహారం! అది ఇరవై రెండు లక్షలయినా కావచ్చును.

హాస్టల్‌కి వెళ్ళగానే వాచ్‌మాన్ ఎదురువచ్చాడు.

''వార్డెన్‌గారు మీ గది గురించి అడిగారు బాబూ! ఆయన్నోసారి ఇంట్లో కలవండి బాబూ! ఒకటి రెండు రోజులు మాత్రమే వుంటానని రిక్వెస్ట్ చేయండి!'' అన్నాడు వాచ్‌మన్.

రాజారావుకు చాలా ఆశ్చర్యంగా వుంది. నాగయ్యా ఇంతే! వాచ్‌మాన్ లాగానే అతడు కూడా మొదలు మాట్లాడిన భాష తర్వాత మాట్లాడేటప్పుడు మారిపోయింది. నాగయ్యకు నాగయ్యే! వాచ్‌మన్‌కి వాచ్‌మానే!

తన ఆలోచనను అణచుకుని తలవూపాడు రాజారావు.

''బాబూ! ఒక్క యాభై వేలు నాకిప్పించారంటే....?''

రాజారావు నోరావులించి చూశాడు. అటు నాగయ్య తనని గుప్పెట్లో వుంచుకున్నాననుకుంటున్నాడు. ఇటు వాచ్‌మన్ తనని యాభై వేలు — ఒకటి రెండూ కాదు... యాభై వేలు? అడుగుతున్నాడు!

''పోనివ్వండి బాబూ! నోరావులించేశారు. మీ కెంత ఇవ్వాలనుంటే అంతా ఇవ్వండి!''

''ఇవ్వడానికి నాదగ్గరేముంది? బూడిద!''

''అదేంటి బాబూ! చెక్కు పుస్తకాలు లేవా?''

''చెక్కు మారవద్దా?''

''అదంతా మికెందుకు బాబూ! నాకు వదిలెయ్యండి!''

రాజారావు మర్నాడు అతడికి పదివేల రూపాయలకు చెక్కు ఇచ్చాడు.

చెక్కులు ఇచ్చి తొమ్మిది రోజులయింది.

వాచ్‌మన్‌ని చెక్కు ఇచ్చి బాంకిలోకి పంపించాడు. వాచ్‌మన్‌ని చాటునుండి కనిపెడుతున్నాడు రాజారావు.

వాచ్‌మన్ చెక్కును (పి.సుబ్బలింగం సంతకం చేసిన పదివేల రూపాయల చెక్) క్లర్క్‌కి ఇచ్చి టోకెన్ పుచ్చుకున్నాడు.

రాజారావుకు గుండెలు గుబగుబలాడుతున్నాయి. ఈ చెక్ ఆనరయితే తన పంట పండిపోయినట్టే! తన చేతిలో ఇరవై రెండు లక్షలు... కొద్దిగా అటూఇటూ తగ్గవచ్చును... అంత సొమ్మూ తన చేతుల్లో పడితీరుతుంది.

కాషియర్ టోకెన్ నెంబర్ పిలిచాడు. వాచ్‌మన్ వెళ్ళాడు. కాషియర్ అతడిని గుర్తుపట్టగించి చూస్తుండిపోయాడు.

ఏదో అడిగాడు కాషియర్.

మరేదో చెప్పాడు వాచ్‌మన్. వాచ్‌మన్ చేత సంతకం చేయించుకున్నాడు కాషియర్. రాజారావుకు దడ పట్టుకుంది. క్లర్కు లేచి లోపలికి వెళ్ళాడు. గాజు అద్దాల వెనుకనుండి బ్రాంచ్ మేనేజర్‌తో మాట్లాడుతూ ఫోన్ అందుకున్నాడు క్లర్కు.

రాజారావు ఇక అక్కడ ఆగలేదు.

ఆ సాయంకాలం హాస్టల్ గదికి ఎవరో కుర్రాడు పదివేల రూపాయల చెక్కు తీసుకువచ్చాడు. వాచ్‌మన్ కనిపించడంలేదు.

కుర్రవాడిని అదేవిషయం అడిగాడు రాజారావు.

కుర్రవాడు తుర్రుమని పారిపోయాడు.

వాచ్‌మన్‌ని పోలీసులు ఎత్తుకుపోయివుంటారు.

రాజారావు బాంకుకు వెళ్ళాడు. మెసెంజర్‌కి లంచం యిచ్చి పి.సుబ్బలింగం ఎకౌంటులో ఎంత డబ్బు వుందో అడిగాడు.

''పదివేల రూపాయలున్నాయిసార్! నిన్ననే ఇరవై ఒక్క లక్షల చిల్లర సొమ్ము విత్‌డ్రా అయింది సార్!''

రాజారావుకి నెత్తిన పిడుగుపడినట్టయింది.

జేబులోంచి చెక్కు పుస్తకం తీశాడు. పది వుండవలసిన చెక్కులు ఎనిమిదేవున్నాయి.

'వాచ్‌మన్!' అరిచాననుకున్నాడు రాజారావు.

వాచ్‌మన్ తనకి పుస్తకం ఇచ్చేటప్పుడు ఒక చెక్కును తన వద్ద అట్టేపెట్టుకున్నాడు. రాజారావును ఎంతకో కొంతకి చెక్కు ఇవ్వమన్నాడు. రాజారావు కళ్ళు ఎదుటే వాచ్‌మన్ చెక్కు మార్చుకున్నాడు.

రాజారావు భయపడిపోయి బాంకులోంచి వెళ్ళిపోకుండా వుంటే — అతడు వెళ్ళిపోవడం వాచ్‌మన్ చూడకుండా వుంటే... ఏమో... ఏ బుర్రలో ఎలాంటి ట్రిక్కు దాగివుందో?

'అన్నట్టు నాగయ్య కేమిటి చెప్పడం?' అతడిచేతిలోని చెక్కు రెపరెపలాడుతోంది.

*

జాతకం

